క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జట్టు ఎంపిక

పెనుమంట్ర: మార్టేరులో ఈ నెల 29 నుంచి అక్టోబరు 2వ తేదీవరకు రాష్ట్రస్థాయిలో జరిగే అంతర్‌జిల్లా బాస్కెట్‌బాల్ పోటీలకు పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా యూత్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈపోటీలను ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కప్ పేరుతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో జిల్లా తరపున పాల్గొనేందుకు జిల్లా కమిటీ సభ్యులు కర్రి వినాయక రెడ్డి(మార్టేరు) ఇ.సత్యకిరణ్ (ఏలూరు)జట్టును ఎంపిక చేశారని అన్నారు. జట్టు కెప్టెన్ ఐబీవీసీ హెచ్ కుమార్‌వర్మతోపాటు పి.గణేష్, కె కుమార్‌రవితేజరెడ్డి, కె.మణికంఠరెడ్డి(మార్టేరు) మను సందీప్, కె లోకేష్, ఎం శివ(భీమవరం), కె.ఎలిషా, టి.మోహనకుమార్(ఏలూరు), ఎ సాయిరామ్, ఏ దుర్గామణికంఠ (నరసాపురం), డి.ఆసీష్(తాడేపల్లిగూడెం) ఎంపిక చేశామని వివరించారు.

నరసాపురం రూరల్ ఎస్సైగా మూర్తి

నరసాపురం రూరల్: నరసాపురం రూరల్ ఎస్సైగా ఏజియస్ మూర్తి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆచంట, నరసాపురం రూరల్, పాలకోడేరు, కాళ్ల పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. గతంలో నరసాపురం రూరల్ స్టేషన్‌లో పనిచేసిన ఆయన మళ్లీ తిరిగి ఎస్సైగా బాధ్యతలు చేపట్టడంతో సిబ్బందితో పాటు స్థానికులు, ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని వివరించారు.

బాలలే జాతి పురోగతికి ఆధారం

పెనుగొండ: జాతి పురోగతి ఆధారమైన బాలల స్వేచ్ఛా జీవితాన్ని పెడత్రోవ పట్టకుండా కాపాడి, వారిని సరైన మార్గంలో నడపడానికి బాల వికాస్ కేంద్రాలు దోహదపడతాయని సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి విభాగ్ కన్వీనరు చింతకుల గోపాల కృష్ణ అన్నారు. పెనుగొండ మండలం నడిపూడి మిద్దేవారిపాలెంలోని బండారక్కమ్మ తల్లి దేవాలయంలో సోమవారం చవితి వేడుకలు నిర్వహించి బాలవికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు.టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరిజన, గిరిజన మత్స్యకార గ్రామాల్లో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో ఒకే రోజున, ఒకే సమయానికి 374 బాల వికాస్ కేంద్రాలు ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనరు పొదల సూరిబాబు, ఆలయ అర్చకులు బిరుదుకోట సుబ్రహ్మణ్యం, కోమటి సాయి కిషోర్ తదతరులు పాల్గొన్నారు.

చెరువు పనుల పరిశీలన

పెనుమంట్ర: పెనుమంట్ర గ్రామపంచాయతీ పరిధిలో వెలగలవారిపాలెం రోడ్డులో అమృత్ సరోవర్ పథకంలో అభివృద్ధి చేస్తున్న గ్రామపంచాయతీ మంచినీటి చెరువును మంగళవారం గ్రామ సర్పంచ్ తాటిపర్తి ప్రియాంక పరిశీలించారు. మంచినీటి చెరువును అభివృద్ధి పరిచేందుకు ఈ ఏడాది రూ. 1.80 లక్షలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో తవ్వకం పనులు పూర్తిచేశారు. ఈ చెరువుకు మెయిన్‌రోడ్డు ప్రక్కన గతంలోనే గ్రామపంచాయతీ నిధులతో రేవును నిర్మించారు. ఈ చెరువుకు సమీపంలోనే రాజన్న రంగరాజు నగర్ ఉండటంతో ఆ కాలనీవాసులకు వినియోగించుకునే విధంగా గ్రామానికి చెందిన దాత దొంగ నాగరాజు రూ. 80 వేలు వెచ్చించి తూర్పు వైపు గట్టుకు మరో రేవును నిర్మించారు. బ్రాహ్మణచెర్వు వాసులు మంచినీటి అవసరాలు తీర్చేందుకు ఈ చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. పెనుమంట్ర-2 ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, ఉప సర్పంచ్ భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సీఆర్‌జెడ్ భూముల్లో ఆక్రమణల తొలగింపు

మొగల్తూరు: తీరం వెంబడి ఉన్న సీఆర్‌జెడ్(సముద్ర తీర నిషేధిత ప్రాంతం)లో ఉన్న ఆక్రమణలను మంళవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. మోళ్ళపర్రు నుంచి కేపీ పాలెం బీచ్ వరుకు తీరం పొడవునా సుమారు 20 ఎకరాలు వరుకు ఆక్రమించుకుని కొబ్బరి ,సరుగుడు చెట్లను స్థానిక మత్స్యకారులు పాతుకున్నారు. గతంలోను ఒకసారి మొక్కలు నాటితే అధికారులు తొలగించి మరోసారి మొక్కలు నాట వద్దని అధికారులు హెచ్చరించారు. అయినా అధికారుల మాట వినకుండా మొక్కలు నాటారు. తీరం పొడవునా బీచ్‌ల అభివృద్ధికి టూరిజం శాఖకు అప్పగించారు. టూరిజం శాఖ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రావడంలేదు. దీంతో ఆక్రమణలో ఉన్న మొక్కలు తొలగించి చదును చేసి టూరిజం శాఖకు అప్పగించాలని నిర్ణయించుకోవడంతో రెవెన్యూ అధికారులు, పోలీసుల సహకారంతో ఆక్రమణలోని మొక్కలు తొలగించే పనులు చేపట్టారు. తహసీల్దార్ జి అనితా కుమారి, డీఎస్పీ రవిమనోహార ఆచారి ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, ఎస్సైతో పాటుటు, సిబ్బందితో ముందు జాగ్రత్తగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

నేడు వాలీబాల్ పోటీలు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన క్రీడాకారులకు కొడమంచిలిలోని ఉన్నత పాఠశాలలో బుధవారం వాలీబాల్ పోటీలు నిర్వహించి, క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ తెలిపారు. మంగళ వారం విలేకర్లతో మాట్లాడుతూ అండర్ -14 బాల, బాలికలు, అండర్ -17 బాల, బాలికలకు ఎంపిక జరుగుతుందని తెలిపారు.

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..!

- వైభవంగా వినాయకచవితి వేడుకలు
- వీధివీధినా కొలువుదీరిన గణనాథులు

నరసాపురం: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారీగా వినాయక మండపాలు ఏర్పాటు చేసి చవితి పూజలు ప్రారంభించారు. ఈ ఏడాది చవితి ఘడియలు తగులు, మిగులు రావడంతో సోమ, మంగళవారాల్లో పూజలు చేశారు. అయితే ముఖ్యంగా సోమవారం రోజునే ఎక్కువ సంఖ్యలో పూజలు చేశారు. పండ్ల మార్కెట్‌సెంటర్, పంజాసెంటర్, రాయిపేట మూడుబొమ్మల సెంటర్, చినమామిడిపల్లి, శనివారపుపేట, పీచుపాలెం, వనువులమ్మగుడి, పొన్నపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసి భారీ గణపతి విగ్రహాలు ఆకట్టుకున్నాచి. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు చేశారు. మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు ఆకట్టుకున్నాయి.

మొగల్తూరులో..

మొగల్తూరు: వినాయకచవితి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలుగ్రామాల్లోని ఆలయాల్లోను, ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు ఘనంగా పూజలు జరిపారు. మొగల్తూరు నెంబర్-1 స్కూలు సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకునికి పూజలు జరిపే అదే రోజున నిమజ్జనం చేశారు. లాకుల సమీపంలోని వినాయకుని ఆలయంలోను, పేటపల్లం, ముక్కువారి వీధిలోని ఆలయంలోనూ, స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో ఆటో డ్రైవర్‌ల యూనియన్ ఆధ్వర్యంలోనూ ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలు ఆకట్టుకున్నాయి.

పోడూరులో..

పోడూరు: జున్నూరు శివారు భూపయ్య చెరువులో వినాయక యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక రామాలయంలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: పెనుగొండలో వాసవీ శాంతి థాంలోనూ, శ్రీనగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలోనూ, బస్టాండ్ వద్ద సంపత్ వినాయకుని ఆలయం వద్ద సిద్ధాంతంలో వరసిద్ధి వినాయకుని ఆలయంలోనూ చవితి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వడలి, సిద్ధాంతం, చినమల్లం, ఇలపర్రు, నడిపూడి, ములపర్రుల్లో చవితి వేడుకలు నిర్వహించారు. సిద్ధాంతం తానేష్ పాలెంలో శెట్టిబలిజ సంఘాల ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం కేదారీఘాట్‌లో నిమజ్జనం చేశారు.

ఆచంటలో

ఆచంట మండలంలోని గ్రామాల్లో చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధి శ్రీరామేశ్వరస్వామి దేవాలయంలో చవితి ప్రత్యేక పూజలుని ర్వహించారు. దేవస్తానం కమిటి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కొడమంచిలిలో వినాయకుని ఆలయంలో పూజలు సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ సుంకర సీతారాం ప్రత్యేకంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో..

పాలకొల్లు సెంట్రల్: వినాయకచవితి సందర్భంగా సోమవారం పట్టణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. చవితి సోమవారం మధ్యాహ్నం నుండి ప్రారంభం కావడంతో భక్తులందరూ గణపతిపూజను మధ్యాహ్నం 11 గంటల నుంచి ప్రారంభించారు. పట్టణంలో బంగారపు కొట్లు వద్ద, కొండాలమ్మ గుడి, సుబ్బారాయుడు గుడి, దేవునితోట, చిత్రావి చెరువు గట్టు, బుధవారపు వీధి, బొర్రావారి తోట, న్యూక్లాత్ మార్కెట్, ప్రగతి నగర్, బ్రాడీపేట, హౌసింగ్‌బోర్డు కాలని లక్ష్మీగణపతి ఆలయం, బంగారు వారి చెరువుగట్టు, నాగరాజుపేట, కోడి గట్టు, ఫిషర్ కాలనీ, లక్ష్మీనగర్, వెలమగూడెం వంటి పలు కూడళ్లలో విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేసి, చలువ పందిళ్లు వేసి, ఐదు నుంచి పదిహేను అడుగుల విగ్రహాల వరకూ ఏర్పాట్లు చేసి పూజలు ప్రారంభించారు. స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో గణపతి పూజ చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో వినాయక కథ వివరించి భక్తులకు ఆశీర్వచనాలు చేశారు.

చవితి ఉత్సవ కమిటీలకు అభినందన

పాలకొల్లు అర్బన్: గణపతి నవరాత్రి ఉత్సవాలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. పట్టణ, మండలాల్లో ప్రత్యేక పందిర్లలో ఏర్పాటు చేసిన గణపతిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గోల్డ్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన 20 అడుగల గణపతి ప్రతిమను గోపి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రంగమన్నారుపేట లో గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15 అడుగుల శివుని ఆకారంలో ప్రతిష్ఠించిన గణపతిని గోపి దర్శించుకున్నారు. అలాగే బ్రాడీపేటలో గణపతి భక్త సంఘం 67వ వార్షికోత్సవాల్లో గోపి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సలాదివారితోట, జర్నలిస్టుల కాలనీ, గాంధీబొమ్మల సెంటర్లో శ్రీ క్షీరపురి టాటా ఏస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ, మావుళ్లమ్మపేట, లాకు వీధి, వెలమగూడెం, ఎల్‌అండ్‌టీ, హౌసింగ్ బోర్డు కాలనీ, లజపతిరాయపేట ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణపతిని దర్శించుకుని ఉత్సవ కమిటీలను అభినందించారు. గోపి, వైఎస్సార్ సీపీ నాయకులకు ఉత్సవ కమిటీలు స్వాగతం పలికి స్వామివారి శేషవస్త్రాలతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాల్లో చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: వినాయకచవితిని సోమవారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలో చిట్టవరం, సారవ, కె.బేతపూడి, మల్లవరం, రుస్తుంబాద, సీతారామపురం సౌత్, నార్త్, పసలదీవి, తూర్పుతాళ్లు, దర్బరేవు, ఎల్‌బీచర్ల, లక్ష్మణేశ్వరం గ్రామాల్లో భక్తుల పూజలు ఆకట్టుకున్నాయి. తూర్పుతాళ్లు సంపత్ వినాయకుని వారి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొప్పర్రు సాయిబాబా ఆలయం ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేష్‌విగ్రహానికి పలువురు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


యలమంచిలిలో..

యలమంచిలి: వినాయకచవితి పర్వదినాన్ని సోమవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి గ్రామంలోను ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు వేసి వినాయకుని ప్రతిమ ఏర్పాటు చేసి చవితి పండుగ చేసుకున్నారు. హిందువుల ఇళ్లలో సైతం భక్తులు అత్యంత భక్తి ప్రపత్తులతో పూజ చేశారు. ముఖ్యంగా చిన్న పిల్లలు వినాయక ప్రతిమలు చేసుకుని తమ పుస్తకాలను పూజా మందిరంలో ఉంచి పండుగ చేసుకున్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: గణపతి నవరాత్రులు సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ ప్రతిష్టా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించి గణపతికి ప్రత్యేక పూజలు 9 రోజుల పాటు నిర్వహిస్తారు. మంగళవారం పెనుమంట్రలోని పల్లపువీధి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో గణపతిని ప్రతిష్ఠించి 9 రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా జుత్తిగ సోమేశ్వర ఆలయ ఆవరణలో వరసిద్ధి వినాయక అసోసియేషన్ రెడ్డియూత్ ఆధ్వర్యంలో మార్టేరులోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెలగలేరులో శివాలయం సమీపంలో ప్రతిష్ఠించిన విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి సురేష్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నరసాపురం: రాయిపేట యూడు బొమ్మల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం


పోడూరు: జున్నూరులో పూజలందుకుంటున్న గణనాథుడు


పెనుమంట్ర: మార్టేరులో పూజలు నిర్వహిస్తున్న మహిళలు


యలమంచిలి: మేడపాడులో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు


పాలకొల్లు సెంట్రల్: బంగారపు షాపుల వద్ద పూజలందుకుంటున్న గణనాథుడు


పెనుమంట్ర: మార్టేరు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గణపతి నవరాత్రి విద్యుత్ అలంకరణలు


మొగల్తూరు: నెంబర్ 1 స్కూల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఊరేగిస్తున్న భక్తులు

స్వచ్ఛమైన తాగునీరందించేందుకు కృషి

చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ స్వచ్ఛమైన తాగు నీరందించేందుకు కృషి చేస్తున్నామని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని పేరుపాలెం నార్త్ పంచాయతీలో రూ.61.96 లక్షలతో నిర్మాంచిన రెండు ఓహెచ్‌ఎస్‌ఆర్‌లను, రూ.12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు రూ.65.42 కోట్ల జలజీవన్ మిషన్ నిధులతో పైప్‌లైన్‌లు, ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి విడతలో నరసాపురం మండలం, మొగల్తూరు మండలంలో రూ.20 కోట్లు వెచ్చించామన్నారు. రెండో విడతలో మరో రూ.20 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచామన్నారు. అంతే కాక జగనన్న కాలనీలో తాగునీటి అవసరాల కోసం మరో రూ.18 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ నిదులు వెచ్చించడంలో నరసాపురం నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉందన్నారు. భవిష్యత్‌లో మరో 40 సంవత్సరాల వరుకు ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరందేలా శాశ్వత చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పేరుపాలెం నార్త్, కేపీ పాలెం నార్త్ సర్పంచ్‌లు పేరుపాలెం వెంకన్న, కడలి సోంబాబు, జడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైస్ చైర్మన్ కటికల సూర్యారావు, ఎంపీపీ అందే సూర్యావతి భుజంగరావు, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతా మహలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కొమ్మారి సూరయ్య నాయుడు, డీవివి సత్యనారాయణ, నాయకులు కర్రి ఏసు బాబు, ఆంద్రాజు చల్లారావు,చల్లా రాజా, కంచర్ల బాబులు, కవురు సాయి, ఆముదాలపల్లి సుబ్రమణ్యం, యూత్ అధ్యక్షుడు వేగి బాబి, కొల్లాబత్తుల రవికుమార్, పాలా రాంబాబు, తన్నీడి గిరి తదితరులు పాల్గొన్నారు,


మొగల్తూరు: పేరుపాలెం నార్త్ పంచాయతీలో ఓహెచ్‌ఎస్‌ఆర్‌ను ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లు

నరసాపురం: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధుల్లా వలంటీర్లు పనిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం ముదునూరి తన కార్యాలయంలో నరసాపురం మండలం సరిపల్లి గ్రామ వలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. వలంటీర్లు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్టు చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలపై అవగాహన కల్పించాలని చెప్పారు.

ప్రతీ మహిళా డ్వాక్రాగ్రూపులో సభ్యురాలు కావాలి

నరసాపురం: ప్రతీ మహిళా డ్వాక్రాగ్రూపులో సభ్యురాలు కావాలని, ఈ దిశగా సంబంధిత అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. మంగళవారం ముదునూరి తన కార్యాలయంలో డ్వాక్రా, మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడమే కాకుండా, అనేక లబ్ధిపొందే కార్యక్రమాలు అమలు చేస్తుందని చెప్పారు. మహిళలు డ్వాక్రా సంఘాల్లో చేరడం ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని వివరించారు. రుణాలు ద్వారా ఉపాది తద్వారా మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని చెప్పారు. డ్వాక్రా గ్రూపులకు సంబంధించి ప్రతనేలా సమావేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రూపులకు సంబంధించి ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిద్దుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. డ్వాక్రా మహిళలు అన్ని విషయాల్లో అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంగ మురళి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు పాల్గొన్నారు.


నరసాపురం: సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నేడు, రేపు మండలస్థాయి స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్

నరసాపురం రూరల్: మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ సెలెక్షన్లు బుధ, గురువారాల్లో మండలంలోని ఎల్బీచర్ల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ పిల్లి పుష్పరాజ్యం తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ సెలక్షన్స్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పాల్గొంటారన్నారు. అండర్17, అండర్14 విభాగాలలో జరిగే ఈ టోర్నమెంట్ కం సెలెక్షన్లలో అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, బ్యాట్‌మెంటిన్ క్రీడా పోటీలు నిర్వహిస్తారని ఆమె వివరించారు. ఈ పోటీలకు మండల ఇన్‌చార్జిగా వ్యాయామోపాధ్యాయుడు కేవీ శేఖర్ వ్యవహిస్తారన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మొగల్తూరు: మొగల్తూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు తెలిపారు. ఎంపీపీ అందే సూర్యావతి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా శ్రీరంగనాథరాజు జన్మదిన వేడుకలు


విశాఖపట్నంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సీతారామ్

పెనుగొండ: మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు జన్మదిన వేడుకలు మంగళవారం ఆచంట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. భీమవరం భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్‌స్కూలు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ గ్రీన్ స్కూలు అవార్డును సాధించడంతో, అవార్డును స్వీకరించడానికి అమెరికాలోని న్యూయార్క్ వెళ్లి మంగళవారమే విశాఖ పట్నం చేరుకోవడంతో నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో లేకపోయినా పెనుమంట్ర, ఆచంట , పోడూరు,పెనుగొండ మండలాల్లో శ్రీరంగనాథరాజు అభిమానులు కేక్‌లు కట్ చేసి పుట్టిన రోజు వేడుకగా నిర్వహించారు. ఆచంట మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట సీహెచ్‌సీ కమిటీ సభ్యుడు నల్లూరి చందులు మంగళవారం విశాఖపట్నం వెళ్లి స్వయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసత్య ప్రచారాలు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే నిమ్మల జీర్ణించుకోలేక పోతున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకొల్లు మండలం దగ్గులూరులో రూ.475 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనులను మంగళవారం గోపి పరిశీలించారు. రోడ్లు నిర్మాణం, ఫిల్లర్లు ఏర్పాటు, సిమెంట్ మిక్సింగ్ ప్లాంట్, తాత్కాలిక షెడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా గోపి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నిమ్మల ఇటీవల మెడికల్ కళాశాలను సందర్శించి ఖాళీగా ఉన్న వరి చేలల్లో సెల్ఫీలు తీసుకుని అసత్య ప్రచారం చేశారని దుయ్యబట్టారు. కళాశాల పనులను స్వయంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అబద్ధాలుగా చిత్రీకరించి, ఫేక్ వీడియోలు తీసి వైరల్ చేయడం ఎమ్మెల్యే మానుకోవాలని హెచ్చరించారు. ఏపీఎంఎస్ఐడీసీ డీఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలకు సంబంధించి 200 ఫిల్లర్లు 27 మీటర్ల లోతు, 7.5మీటర్లు విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని గోపి తెలిపారు. మెగా ఇంజనీరింగ్ సంస్థ రెండేళ్ల కాలపరిమితిలో పనులు పూర్తి చేసి అప్పగించనున్నట్లు వివరించారు. 2025-26 సంవత్సరానికి మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించే లక్ష్యంతో ప్రభుత్వ పనులు పూర్తి చేస్తుందన్నారు.

ప్రభుత్వాసుపత్రి సందర్శన

రూ.13కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి సందర్శించారు. పనులు మరో రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. ఫిల్లింగ్, రోడ్లు, ఇతర పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గోపి అధికారులకు సూచనలిచ్చారు. అనంతరం ఆసుపత్రి మెయిన్‌రోడ్డును అత్యవసరంగా మరమ్మతులు చేయనున్నట్లు గోపి హామీ ఇచ్చారు.


దగ్గులూరులో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనులను పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్‌బాబు, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు ఎం మైఖేల్‌రాజు, చందక సత్తిబాబు, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పార్కి వెంకటరత్నం, మోర్త గిరీష్, ఖండవల్లి వాసు, మద్దా చంద్రకళ, కర్రా జయసరిత, చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్ పాల్గొన్నారు.

నేడు గోపి పర్యటన ఇలా

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) బుధవారం పాలకొల్లు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు పెదమామిడిపల్లి, 10గంటలకు దిగమర్రు, 11గంటలకు కొత్తపేట, 12గంటలకు సంగంచెరువు గ్రామాల్లోనూ, అలాగే 1గంటకు ఆగర్రు, 2గంటలకు చందపర్రు, 3గంటలకు గోరింటాడ గ్రామాల్లో పర్యటించనున్నారు.